సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి:కలెక్టర్

కళాకారుల ప్రదర్శనలో పాల్గొన్న కలెక్టర్, డీఎంహెచ్‌వో, తహసీల్దార్

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 29: ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని ఎన్నారై అలుమ్ని భవన్‌లో తెలంగాణ రైజింగ్-1 పేరుతో ఏర్పాటు చేసిన వేడుకలను ఆమె కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలు, రైతుల కోసం వివిధ రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నదన్నారు. వాటిని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తెలంగాణ అమరవీరుల త్యాగం, సంస్కృతీ సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యంపై అంతడుపుల నాగరాజు కళా బృందం నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ అధికారి భాగ్యలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి: డీసీసీబీ సీఈవో

తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ సీఈవో

ఖానాపురం, నవంబర్ 28: సహకార సంఘాలు రైతులకు మెరుగైన సేవలు అందించాలని డీసీసీబీ సీఈవో వకార్ సుల్తానా సూచించారు. గురువారం ఆయన మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, రుణాల మంజూరు, ఎరువుల విక్రయాలు, రుణమాఫీ అమలు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ పర్వతగిరి బ్రాంచ్ మేనేజర్లు జయప్రకాశ్, పూర్ణచందర్, సొసైటీ సీఈవో ఆంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్ ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఎస్‌వో కృష్ణయ్య అన్నారు. మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులు నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలని కోరారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి ఉన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళి

నర్సంపేట: జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట/వర్ధన్నపేట/పోచమ్మమైదాన్/నల్లబెల్లి/నర్సంపేటరూరల్/దుగ్గొండి/పర్వతగిరి, నవంబర్ 28: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్ నర్సంపేటలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వర్ధన్నపేటలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, మాస్ అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్, వరంగల్ దేశాయిపేటలోని పూలే విగ్రహానికి సామాజికవేత్త డాక్టర్ పాలడుగు సురేందర్, ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుఖుర్, నల్లబెల్లిలో మాజీ సర్పంచ్ నానెబోయిన రాజారాం ఆధ్వర్యంలో, నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ధనుంజయ్, దుగ్గొండిలో సీఐ సాయిరమణ, పర్వతగిరి మండలం చింతనెక్కొండలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్ పూలేకు నివాళులర్పించారు. అలాగే, చింతనెక్కొండలో హితకారిణి స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే గ్రంథాలయాన్ని ప్రారంభించారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

గిర్మాజీపేట, నవంబర్ 28: కుష్టు వ్యాధిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, వారికి అవగాహన కలిగించేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు సూచించారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో లెప్రసీపై అవగాహన, కేసుల నిర్ధారణపై నోడల్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. డిసెంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. ఒంటిపై పాలిపోయిన, రాగిరంగులో, స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపించాలన్నారు. కుష్టు వ్యాధితో అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్రచికిత్స చేసి సరిచేయొచ్చన్నారు. దీనిపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో మోహన్‌సింగ్, ఫిజియోథెరపిస్ట్ నరసింహారెడ్డి, డీపీఎంవోలు వెంకన్న, అనుపమరెడ్డి, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో ఒకరి రిమాండ్

రాయపర్తి, నవంబర్ 28: కొత్త రాయపర్తి పరిధిలోని మసీద్-ఏ-ఆలంగీర్‌లో మంగళవారం అస్గర్ అలీపై దాడి చేసిన మహ్మద్ గౌస్‌ఖాన్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ గుడికందుల రవీందర్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గౌస్‌ఖాన్‌ను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, **MUDIDE RAJITHA** W/o. **TEJESHWAR** (New Name), previously called **BARUPATI RAJITA** (Old Name), and R/o. H.No. 6-6-9/D, Saraswathi Nagar, Road No. 3, Sai Nagar Colony, Gopalpur, Hanamkonda Mdl, Hanumakonda Dist, 506009, TG, India, and solemnly declare.

NTW-000

I, SHASHINDHAR E, R/o. 5-109, Gollawada, Thirumalagiri, Regonda Mdl., Jayashankar Bhupalpally-506 348, TS. Changed My Name as ENDLA SHASHIDHAR, S/o. Endla Cheralu.

NT-326825

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తండ్రి మరణంపై కొడుకు ఫిర్యాదు

నెక్కొండ, నవంబర్ 28: తన తండ్రి మృతికి కారణాలు తెలపాలని కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. ముదిగొండ గ్రామానికి చెందిన బెలుద జనార్దన్(93) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందాడు. అతడికి ఐదుగురు కుమారులు కొన్నేళ్లుగా జనార్దన్ ముదిగొండలోని తన పెద్ద కుమారుడైన రమేశ్ ఇంట్లో ఉంటున్నాడు. వయస్సు మళ్లడంతోపాటు అనారోగ్య సమస్యతో జనార్దన్ మృతి చెందాడు. అయితే, మృతుడి రెండో కుమారుడైన దామోదర్ తన తండ్రి మృతికి కారణాలు తెలియజేయాలని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై వెల్లడించారు.

ఒకరిపై పోక్సో కేసు

సంగెం, నవంబర్ 28: బాలికను లైంగికంగా వేధిస్తున్న ఒకరిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు. మండలంలోని ఓ తండాకు చెందిన బాలికను చెన్నారావుపేట మండలం బోడమాణిక్యం తండాకు చెందిన భూక్యా రాజేందర్ లైంగికంగా వేధిస్తున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో జర్నలిస్టు మృతి

సాగర్(ఫైల్)

కాశీబుగ్గ, నవంబర్ 28: కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన వీడియో జర్నలిస్టు ఆడెపు సాగర్(36) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కోటిలింగాలగుడి రోడ్డులోని ఎస్ఆర్‌నగర్‌లో ఉన్న తన నివాసానికి మృతదేహాన్ని తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎస్ఆర్‌నగర్‌కు చేరుకొని సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, తరలివచ్చి సాగర్‌కు నివాళులర్పించారు.

కొత్తవాడలో కోతుల బెడద

పోచమ్మమైదాన్, నవంబర్ 28: వరంగల్‌లోని కొత్తవాడలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నిత్యం కోతులు ఇళ్లపై సంచరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులకు ఎంత చెప్పినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బల్దియా అధికారులు స్పందించి కోతులను తరలించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముగిసిన సైన్స్ ఫేర్

- విద్యార్థులు శాస్త్రీయ విషయాలపై ఆసక్తి పెంచుకోవాలి
- డీఈవో మామిడి జ్ఞానేశ్వర్
- రాష్ట్రస్థాయికి ఎంపికైన 14 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు
- మరో 14 ఆర్టీవీపీ ఎగ్జిబిట్ల ఎంపిక

ఉత్తమ విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

నర్సంపేటరూరల్, నవంబర్ 28: నర్సంపేట మండలం మహేశ్వరంలోని శివానీ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్, విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు గురువారం సాయంత్రం ముగిశాయి. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ విషయాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్‌ఫేర్లు దోహదం చేస్తాయన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. కాగా, జిల్లాలోని 13 మండలాల నుంచి 148 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులను ప్రదర్శించగా 14 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వీటిలో రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్బీవీపీ) నుంచి సీనియర్ విభాగంలో 7, జూనియర్ విభాగంలో 7 కలిపి 14 ఎగ్జిబిట్లతోపాటు ఉపాధ్యాయ కృత్యాల విభాగంలో ఒకరిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు డీఈవో తెలిపారు. చివరి రోజు 4 వేల మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నర్సంపేట, చెన్నారావుపేట మండలాల ఎంఈవోలు కొర్ర సారయ్య, బైరి సరళ, జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉండ్రాతి సృజన్‌తేజ, సుభాష్, పట్టాభి, డీసీఈబీ చైర్మన్ గారె కృష్ణమూర్తి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, శివానీ పబ్లిక్ స్కూల్ ఫౌండర్ మోతె సమ్మిరెడ్డి, డైరెక్టర్ రాహుల్‌వర్మ, ట్రస్మా నాయకులు నాగార్జున్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ నుంచి..

జడ్పీహెచ్‌ఎస్ కేశవపూర్‌కు చెందిన విద్యార్థి పాలబిందల శివకుమార్, టీఎస్ఎంఎస్ నెక్కొండకు చెందిన సాయికార్తీక్, హర్షవర్ధన్, వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటలోని కివీ స్కూల్‌కు చెందిన సల్ల వినూత్న, ఎంపీయూపీఎస్ రోళ్లకలకు చెందిన మడ్డి శివానీ, సంగెంలోని విద్యాభవన్ హైస్కూల్‌కు చెందిన ఎనబోతుల సాయితేజ, ఎస్ఎస్ఆర్ హైస్కూల్ నుంచి బైరగోని రుత్విక, జడ్పీహెచ్‌ఎస్ సూరిపల్లికి చెందిన వీణవంక సహాస్ర, టీజీఎంఎస్ బాలుర పాఠశాలకు చెందిన రామావత్ జశ్వంత్‌నాయక్, జడ్పీహెచ్‌ఎస్ బుధరావుపేట నుంచి శివభారతి, సెయింట్ జాన్స్ హైస్కూల్ గీసుగొండకు చెందిన అనుముల తేజవర్ధిని, ఆల్ఫోర్స్ హైస్కూల్ వర్ధన్నపేటకు చెందిన వన్నాల రిశ్మిత, ప్రభుత్వ హైస్కూల్ ఉర్సుకు చెందిన మీర్జా అబ్ర అలీబేగ్, జడ్పీహెచ్‌ఎస్ మాదన్నపేటకు చెందిన శ్రీవాణి, డఫోడిల్స్ హైస్కూల్ నర్సంపేటకు చెందిన విద్యార్థి ఎస్‌కే సుఫియాన్ ప్రదర్శించిన ఎగ్జిబిట్లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి.

జిల్లా స్థాయి ఆర్బీవీపీ నుంచి..

ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన పెంటం శ్రీమేధ, పెరుమాండ్ల అక్షర, ప్లాటినమ్ జూబ్లీ హైస్కూల్‌కు చెందిన జి.అనిరుద్, గీతాంజలి డీజీ స్కూల్ నుంచి అలోక్‌చంద్ర, జడ్పీహెచ్‌ఎస్ బుధరావుపేటకు చెందిన హాసన్, సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన వెల్దండి శ్రీజ, శివానీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన సాధ్యశ్య, ప్లాటినమ్ జూబ్లీ హైస్కూల్‌కు చెందిన శ్రిత, బాలాజీ టెక్నో స్కూల్ నుంచి హాశిక, డఫోడిల్స్ సీబీఎస్ఈ స్కూల్ నుంచి భూక్యా స్వితిన్‌మోహన్, గీతాంజలి డీజీ స్కూల్‌కు చెందిన ఎం.శ్రీరాం, నర్సంపేట పాకాలరోడ్‌లోని జడ్పీహెచ్‌ఎస్(మోడల్) నుంచి బోడ వెంకి, జడ్పీహెచ్‌ఎస్ బొల్లికుంటకు చెందిన రమ్యశ్రీ, జడ్పీహెచ్‌ఎస్ లింగాపురం నుంచి ఎం.పార్థు, తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి రాచర్ల అర్జున్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అదేవిధంగా జీపీఎస్ కరీమాబాద్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు పి.రేఖ(ఎస్‌జీటీ) కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డీఈవో వెల్లడించారు.

దీకా దివస్‌కు ఉద్యమకారులు మద్దతు తెలపాలి

మాట్లాడుతున్న మరుపల్ల రవి

కరీమాబాద్, నవంబర్ 28: దీక్షా దివస్‌కు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు మద్దతు తెలపాలని వరంగల్ 40 డివిజన్ కార్పొరేటర్, ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరుపల్ల రవి కోరారు. గురువారం ఉర్సులో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ నేత కేసీఆర్‌కు మద్దతుగా 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, జైలు జీవితం గడిపిన వారితో ఉర్సులోని చెట్లవారిగడ్డ వద్ద దీక్షా దివస్ చేపట్టనున్నట్లు రవి తెలిపారు. నాడు జైలుకెళ్లిన వారు దీక్షా దివస్‌లో కూర్చుంటారని, ఉద్యమకారులు వారికి మద్దతు తెలపాలని కోరారు.

దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలి

ఖానాపురం/రాయపర్తి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు వరంగల్ నగరం ఉర్సుగుట్ట సమీపంలోని నాని గార్డెన్స్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల బాధ్యులు తరలిరావాలని కోరారు. అంతేకాకుండా ఉర్సులోని నానీ గార్డెన్స్‌లో నిర్వహించతలపెట్టిన దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాయపర్తి మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని 40 గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణవాదులు, అభిమానులు బైక్‌లపై ర్యాలీగా మండలకేంద్రానికి చేరుకుని, వరంగల్‌కు మహా ర్యాలీగా తరలి వెళ్లాలని కోరారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా భద్రూనాయక్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్, రమాకాంత్ ఉన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

కరీమాబాద్, నవంబర్ 28: విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ సత్య శారద అన్నారు. రంగశాయిపేటలోని ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. వంటశాల, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే, నాబార్డు, మారి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా బ్రూస్ కార్మికులకు హైఎంబాసింగ్, బ్రూస్ క్లస్టర్‌పై ఇస్తున్న శిక్షణను కలెక్టర్ ప్రారంభించారు. శిక్షణను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు.

'కాంగ్రెస్ హామీలను తక్షణమే అమలు చేయాలి'

నూతన కమిటీని అభినందిస్తున్న నర్సయ్యగౌడ్

నర్సంపేటరూరల్, నవంబర్ 28: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నర్సంపేట మండల మాజీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల డివిజన్ బాధ్యుడు మచ్చిక నర్సయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని ముత్తోజిపేటలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి (టీఆర్‌యూఎస్) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్ఖండ్ తరహాలో తెలంగాణలోని ఉద్యమకారులకు నెలకు రూ. 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇళ్లు నిర్మించాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇటుకాలపల్లికి చెందిన జమాండ్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా కమ్మపల్లికి చెందిన పెండ్యాల కృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి, పులిగిల్ల యాదగిరి, అప్పాల సుదర్శన్, మేడిద శ్రీనివాస్, ఎండీ చాంద్‌పాషా, కోతి చలం, కృష్ణ, జాఫర్, భీమ్లానాయక్, కట్టస్వామి, సుధాకర్, లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు.

చందా కాంతయ్య ఆదర్శప్రాయుడు

కాంతయ్యకు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, వలంటీర్లు

పోచమ్మమైదాన్, నవంబర్ 28: సమాజ సేవకు అంకితమై పని చేసిన చందా కాంతయ్య శ్రేష్ఠి అందరికీ ఆదర్శప్రాయుడని సీకేఎం కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. చందా కాంతయ్య జయంతిని దేశాయిపేటలోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చందా కాంతయ్య వైద్య, విద్యాలయాల స్థాపనలో ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవల వల్లే నేడు వరంగల్‌లో పలు విద్యాలయాలు, దవాఖానల్లో సేవలు అందుతున్నాయని కొనియాడారు. ఆయన ఆలోచనా విధానాల వల్లే నిరుపేద మహిళలు నగరంలోని సీకేఎం ప్రసూతి హాస్పిటల్‌లో వైద్య సదుపాయాలు పొందుతున్నారన్నారు. అలాగే, సీకేఎం ఆసుప్రతిలో గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చందా శ్రీకాంత్, చందా శీతల్, అధ్యాపకులు డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్‌కుమార్, గంగుల మోహన్‌రావు, కెప్టెన్ డాక్టర్ పి.సతీశ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాషా, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

'కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలి'

దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులు

నల్లబెల్లి, నవంబర్ 28: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి, దుగ్గొండి పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేసి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. వరంగల్ ఎంజీఎం దవాఖానలో రక్త పరీక్షలు, సిటీ, ఎమ్మారై స్కానింగ్ మిషన్లు మూలన పడడంతో నిరుపేదలు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారని, తద్వారా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కానింగ్ సెంటర్లను పునరుద్ధరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏబీఎస్ఎఫ్ నాయకులు వినయ్, ప్రసాద్, ప్రశాంత్ ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ

ఖిలావరంగల్, నవంబర్ 28: వరంగల్ రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంగణంలో చల్లని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలినుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లు అందించామన్నారు. కార్యక్రమంలో సుద్దాల నాగరాజు, చందు, మైదం రవన్న, ఎండీ యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం, నన్నపునేని

వివాహానికి కేటీఆర్‌కు ఆహ్వానం

గిర్మాజీపేట, నవంబర్ 28: వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమీప బంధువు వివాహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేందర్ గురువారం హైదరాబాద్‌లో వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే, శుక్రవారం ఉర్సులోని నానీ గార్డెన్‌లో నరేందర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు నరేందర్ పిలుపునిచ్చారు. వరంగల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి పాల్గొంటారని నన్నపునేని వెల్లడించారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు

'ప్రభుత్వాలు హామీలు అమలు చేయాలి'

కాశీబుగ్గ, నవంబర్ 28: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యుడు వైనాలశెట్టి మూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నుంచి కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, సీకేఎం కళాశాల వరకు బైక్ ర్యాలీని జిల్లా ప్రధాన కార్యదర్శి అకనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో నిర్